క్లుప్తంగా

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



నిజామాబాద్ సిటీ: వర్షాలకు పంటన ష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టప రిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్‌చే శారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని కోట గల్లీని ఎన్ఆర్ భవన్‌లో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పల్లపు వెంకటేశ్ మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పంటలకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ధర్పల్లి, భీమ్‌గల్ మండలాల్లో పెద్దమొత్తంలో రైతులకు పంట నష్టం జరిగిందన్నారు. ఈనెల 29న తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.భూమన్న, నాగలక్ష్మి ,దేవేందర్ సింగ్, ముత్తన్న తదిత రులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్‌లో సీటు



సిరికొండ: మండలంలోని సర్పంచ్‌తండాకు చెందిన బాదావత్ జైపాల్‌నాయక్ రెండు రోజుల క్రితం వెలువడిన నీట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఎస్టీ కోటాలో 342 ర్యాంకు సాధించాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సోమవారం ఎంబీబీఎస్‌లో అడ్మిషన్ తీసుకున్నాడు. ఈసందర్భంగా తండావాసులు, బంజార సేవ సంఘం నాయకులు పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన జైపాల్‌ను అభినందించారు.

సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వి నియోగం చేసు కుని ఉన్నత స్థాయికి ఎద గాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఆకాంక్షించారు. ఆర్మూర్ మండలం పిప్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల నూతనంగా నిర్మించిన సైన్స్‌ల్యాబ్ భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతికకు అ నుగుణంగా విద్యార్థులు తమ దృక్పథాన్ని మార్చుకుంటూ ముందుకు వెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో పిప్రి కాంప్లెక్స్ హెచ్ఎం విశ్వనాథ్, హెచ్ఎంలు నవీన్, విజ య్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆనం ద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుడ్ సైన్స్ కాలేజీలో బతుకమ్మ సంబురాలు



రుద్రూర్: మండలంలోని ఆహార శాస్త్ర విజ్ఞాన కాలేజీలో మంగళవారం బతుకమ్మ సం బురాలు ఘనంగా జరుపుకున్నారు. కాలేజీ ఆవరణ, వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని రంగురంగుల పువ్వులను సేకరించి బతుకమ్మ లను తయారు చేశారు. పూజలు నిర్వహించి కళాశాల ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. విద్యార్థునులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,19,300	వెండి(కిలో)	1,41,500
22 క్యారెట్స్	1,07,115	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	50	100	దోసకాయ	25	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	80	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	35	70
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	70	140	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	30	60
పుదీనా	50	100	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

బాలాత్రిపురసుందరిగా..

నగరంలో దేవీశరన్నవరాత్రి వేడుకలను అయా మండపాల నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళ వారం నగరంలో, గ్రామాల్లో దుర్గామాత బాలా త్రిపురసుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. దుర్గాదేవి మండలపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మం డపం వద్ద కుంకుమార్చనలు, ప్రత్యేక నైవే ద్యాలు సమర్పించారు. నగరంలోని వినా యక్ నగర్‌లో 51 శక్తి పీఠాల రూపంలో దుర్గామాత విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది. డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో దుర్గామాత మండపం వద్ద భక్తులు అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.



బెటాలియన్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

నిజామాబాద్ రూరల్/డిచ్‌పల్లి



వినాయక్‌నగర్‌లో 51 శక్తి పీఠాల రూపంలో అమ్మవారు



నగరంలోని గోనెరెడ్డి భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో..



బర్ధిపూర్‌లో పూజలందుకుంటున్న అమ్మవారు



మార్కండేయ మందిరం రోడ్డులో ..



కన్యకా పరమేశ్వరి ఆలయంలో నెమలి పింఛాలతో అమ్మవారి అలంకరణ



జెండాగల్లిలో శ్రీవరదాయిని దుర్గాదేవి శరన్నవరాత్రి ఆధ్వర్యంలో.. దుర్గామాత విగ్రహం

భక్తిశ్రద్ధలతో శ్రీ వారాహిదేవి పల్లకీ సేవ

సుభాష్‌నగర్ : నగరంలోని అమ్మనగర్‌లోగల శ్రీ వారాహి మాతా ఆలయంలో అమ్మవారి పల్లకీ సేవ మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పంచలోహ నూతన విగ్రహాన్ని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి భక్తి భావంతో మంగ ళవాయిద్యాల నడుమ ప్రత్యేక శోభాయాత్రగా వారాహి మాతా ఆలయానికి తీసుకొచ్చారు. అర్చ కులు వేలేటి పశుపతి శర్మ మంత్రోచ్చారణల మధ్య వారాహి అమ్మవారు వేంచేశారు. భవానీ మాలాధా రులు, భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి అమ్మవారి దివ్యదర్శనం చేసుకున్నారు. ఈసంద ర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ మాట్లాడుతూ శ్రీవారాహి దేవి ఆలయం ఇందూ రులో భక్తి శ్రద్ధలకు కేంద్ర బిందువుగా అవతరించ నుందని తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మంచాల శ్రీలక్ష్మి, భవానీ మాలాధా రులు, భక్తులు పాల్గొన్నారు.



వారాహిదేవి పల్లకీ సేవలో భక్తులు

నల్లబ్యాడ్జీలతో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

నిజామాబాద్ నాగారం: మహబూబాబాద్ మెడికల్ కాలేజీ అనుబంధ ఆస్పత్రి మెడికల్ సూపరింటెం డెంట్‌పై దాడి ఘటనకు వ్యతిరేకంగా మంగళవారం నిజామాబాద్ మెడికల్ కాలేజీ – జీజీహెచ్ అధ్యాప కులు,వైద్య విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైద్యులపై, మెడికల్ సూపరిం టెండెంట్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిం చారు.

డాక్టర్లకు సురక్షితమైన పని వాతావరణం క ల్పించాలని, అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో స్పెషల్ పోలీసు ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలని వారు ప్రభు త్వాన్ని కోరారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఇందల్వాయి : రాష్ట్ర స్థాయి అండర్- 16 కబడ్డీ పోటీలకు సిర్నపల్లి పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీధర్ తెలిపారు. శ్రీనివాస్, విజేష్, దినేష్, అజయ్, రాకేష్ ఎంపిక య్యారని, వీరు ముప్కాల్‌లో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే కబడ్డీ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈసందర్భంగా క్రీడాకారులను జిల్లా కబడ్డీ అధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి గం గాధర్ రాజ్ కుమార్ అభినందించారు.



ఎంపికైన క్రీడాకారులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ధర్పల్లి: రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆర్టీసీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవ ర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. ధర్పల్లి మండల కేంద్రం లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇ చ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్ర భుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. కేసీ ఆర్ పాలనలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారినట్లు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని సీ ఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. బీఆర్ ఎస్ నాయకులను ,కార్యకర్తలు ఇబ్బంది పెడితే ఊ రుకునేది లేదని, అధికారంలోకి వచ్చాక అందరి లె క్కలు తేలుస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక ర్తలకు తాను ఎప్పుడు అండగా ఉంటాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజ్‌పాల్ రెడ్డి, రమాకాంత్, శ్రీనివాస్ నాయక్, వెం కటరాజు తదితరులు పాల్గొన్నారు.



ధర్పల్లిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సిరికొండ : మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మైలారం తొలి సర్పంచ్, సిరికొండ సొసైటీ తొలి చైర్మన్ మద్దగారి రాజపండరి అంత్య క్రియల్లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొ న్నారు. మాజీ సర్పంచ్ మృతదేహానికి బాజిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి, పాడె మోశారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే..

- ఇందూరు ప్రధాన రోడ్లు జలమయం
- రోడ్లమీద నిలిచిన వర్షపునీరు
- డ్రెయినేజీలు శుభ్రంచేయని బల్దియా సిబ్బంది
- నగరవాసులకు తీవ్ర ఇబ్బందులు

నిజామాబాద్ సిటీ : ఇందూరు రోడ్లు చిరు వర్షానికే చిత్తడిగా మారుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు నగర రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. వ ర్షపునీరు నిలిచి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది లు కలుగుతున్నాయి. కొన్నిచోట్ల డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి.

పొంగిపొర్లుతున్న డ్రెయినేజీలు

గత రెండు రోజులుగా ఆకస్మాత్తుగా కురుస్తున్న వ ర్షంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు మొత్తం జలమయం అవుతోంది. నడవడానికి కూ డా ఇబ్బందులు కలుగుతున్నాయి. కవితా కాంప్లెక్స్ ముందు డ్రెయినేజీలు నిండిపోయాయి. మురికినీ టిలో నుంచి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. ఆ కంపు లోంచే నడిచివెళ్తున్నారు. రైల్వేస్టేషన్ నుంచి బస్టాం డ్ వరకు గ్లామర్ హోటల్‌వద్ద, చెన్నై షాపింగ్ మా ల్, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్, కలెక్టరేట్‌ఎదు రుగా, కొలయ్య ఆసుపత్రి ఎదురుగా, ఎల్లమ్మగుట్ట చౌరస్తా వద్ద, తిరుమల థియేటర్‌వద్ద వర్షపునీరు రోడ్లమీదనే పారుతోంది. డ్రెయినేజీ నీరు కలువ డంతో దుర్గంధం వ్యాపిస్తోంది. ఖలీల్‌వాడీ, బస్టాం డ్, రైల్వేస్టేషన్‌లన్నీ జోన్ 4బీ పరిధిలో కి వస్తాయి. ఈ సర్కిల్‌లో పనిచేసే శానిటేషన్ సిబ్బంది, పర్యవే క్షించే శానిటరీ సూపర్‌వైజర్ నిర్లక్ష్యం వహి స్తున్నారని నగరవాసులు ఫిర్యాదులు చేస్తున్నారు.



బస్టాండ్ సమీపంలోని ఎస్‌బీఐ వద్ద డ్రెయినేజీలో నిలిచిన నీరు



హరిత హోటల్ ముందు.. ప్రవహిస్తున్న వర్షపు నీరు



కవిత కాంప్లెక్స్ ముందు పారుతున్న డ్రెయినేజీ నీరు

డిచ్‌పల్లిలో భారీవర్షం



కురుస్తున్న వర్షం

డిచ్‌పల్లి : మండలంలో మంగళవారం సాయం త్రం భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా రెండు గంటలపాటు భారీ వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. వర్షంతో వాహనదా రులు ఇబ్బందులు పడ్డారు.

అర్సపల్లిలో ఆయుర్వేద వైద్య శిబిరం

నిజామాబాద్ నాగారం: నగరంలోని ఆర్సపల్లి గ్రామంలో వివేకానంద యోగా కేంద్రంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మంగళవారం అడిష నల్ కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు.ఈసందర్భం గా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ఔషధ మొక్కల ప్రాధాన్యత, వంట ఇం ట్లో లభించే వస్తువుల ప్రాముఖ్యతను వివరిం చారు. డీఎంహెచ్‌వో రాజశ్రీ మాట్లాడుతూ రోజు రోజుకు ఆయుర్వేదం, యోగాకు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. జిల్లా ఆయుష్ విభాగం ఇన్ చార్జి గంగా దాస్ మాట్లాడుతూ ధన్వంతరి జయం తి సందర్భంగా ఉచిత ఆయుర్వేద శిబిరం, రక్త పరీక్షలు, షుగర్, బీపీ ఉన్నవారికి పరీక్షలు నిర్వహిం చి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈశిబిరంలో ఆయుర్వేద వైద్యులు ప్రేమలత, మమత, లలిత, జ్యోత్స్న వెంకటేష్, జయప్రకాష్ తిరుపతి, ఆయుష్ డీపీఎం వందన రెడ్డి ఆయుష్ విభాగం ఫార్మసిస్టులు పురుషోత్తం, వరలక్ష్మీ, స్వరూప, జయరాజ, ఉమాప్రసాద్ మురళి, నీరజ, వివేకా నంద యోగా కేంద్రం అధ్యక్షుడు ఇం ద్రకరణ్ రెడ్డి, యోగా ప్రభాకర్, కిషన్, సిర్ప హన్మాండ్లు, మాజీ ఎంపీటీసీ, యువ నాయకుడు ప్రీతం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

ధర్పలి సీహెచ్‌సీలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్

ధర్పల్లి: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ లో భాగంగా మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో 141 మం దికి పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేశారు. ఉచిత వైద్య శిబిరాలను మండల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి సుశాంత్ రెడ్డి తెలిపారు.

కార్యక్రమంలో వైద్యులు రవితేజ, బల్వీర్ సింగ్, మౌనిక, హరినాథ్ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలి



రుద్రూర్: తల్లిదండ్రులను, గురువులను గౌరవిం చాలని గుడిమెట్ల మహదేవ్ మహరాజ్ పేర్కొన్నా రు. మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రవచనం ఇచ్చారు. అనం తరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవి నవరాత్రుల సంద ర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం అన్నపూర్ణ దేవిగా అలంకరణ చేస్తు న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

నిజామాబాద్ సిటీ: రైస్‌మిల్లుల్లో పనిచేస్తూ మృత్యు వాత పడ్డవారిని, క్షతగాత్రులకు వెంటనే నష్టపరి హారం ఇవ్వడంతోపాటు రైస్‌మిల్ యాజమాన్యం పై చర్యలుతీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాకేం ద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో మాట్లాడుతూ.. కోటగిరి మం డల కేంద్రంలో మంగళవారం పురాతన రైస్‌మిల్ గోడకూలి పక్కనగల ఇంటిపై పడడంతో ఆ ఇం టిలో నిద్రిస్తున్న ముగ్గురిలో మహేష్, అతని కూతురు అక్కడికక్కడే మృతి చెందగా, అతని భార్య మహేశ్వరి గాయాలతో బయటపడింది. పాత గోడను తొలగించడంపై నిర్లక్ష్యం చేసిన రైస్ మిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని మహేశ్వ రికి ప్రభుత్వం రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించ డంతోపాటు, ఇందిరమ్మఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య, సాయమ్మ, భూలక్ష్మి, కౌసల్య, లింగవ్వ,పుష్ప, కిష్టయ్య,సి ర్పూర్ సాయిలు,శంకర్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

పౌష్టికాహారం తీసుకోవాలి



డిచ్‌పల్లి: మండలంలోని మిట్టపల్లి గ్రామ అంగన్‌వాడీ కేం ద్రంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ మమత.. గర్భిణులు, బాలింతలు, తల్లులకు పౌష్టికా హారంపై అవగాహన కల్పించారు. పిల్లల తల్లులకు బాలా మృతంపై అవగాహన కల్పించారు. 3–6 సంవత్సరాల పిల్ల లకు అంగన్‌వాడీ కేంద్రంలో అపార్ ఐడీ నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు విజయ, శ్రీలత, శమంతకుమారి, తల్లులు, పిల్లలు పాల్గొ న్నారు.

ఈ నెల 28న రాష్ట్రీయ స్వయమ్ సేవక్ సమావేశం

నిజామాబాద్ రూరల్: నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా వద్ద గల మున్నూరు కాపు సంఘ భవనంలో ఈ నెల 28న రాష్ట్రీయ స్వయమ్ సేవక్ సంఘ్ సమావేశం నిర్వహిస్తున్నట్లు బస్తీ ప్రముఖ్ పాలకుర్తి సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు అవు తున్న నేపథ్యంలో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ సంఘ్ ప్రము ఖులు, హిందు బంధువులు హాజరు కావాలని కోరారు.

నేడు ఆశా వలంటీర్ల సమస్యలపై ధర్నా

నిజామాబాద్ సిటీ: ఆశా వలంటీర్ల సమస్యలపై బుధవారం జిల్లాకేంద్రంలో ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహన్ తెలిపారు. మంగ ళవారం జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడలోని పార్టీ కార్యాల యంలో ఆశా వలంటీర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆశలకు నెల వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎ స్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వలంటీర్లు రేణుక, బాలమణి సుకన్య రేణుక, శోభ, భిజి నర్స, లలిత, సత్యవతి, విజయ, బాలమణి, లాస్య, కవిత, ఇంద్ర, సునీత, రేఖ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కటారి రాములు

నిజామాబాద్ సిటీ: తెలంగాణ పబ్లిక్,ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నూతన కమిటీలో జిల్లాకు చెందిన కటారి రాములుకు అవకాశం లభించింది. ఈనెల 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరి గిన ఆఫీసు బేరర్ల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఆయన్ను ఎన్నుకున్నారు.

ముగిసిన శిక్షణ శిబిరం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో 35వ రాష్ట్ర స్థాయి కబడ్డీ బాల, బాలికల కబడ్డీ క్రీడాకారుల శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈసందర్భంగా కబడ్డీ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య.. ప్రధాన కార్య దర్శి గంగాధర్‌లు మాట్లాడుతూ.. అండర్ -16 కబడ్డీ పోటీ లకు బాల, బాలికల జట్లను సిద్ధం చేయుట కోసం ముప్కాల్ మండల కేంద్రంలో శిక్షణ శిబిరం నిర్వహించమ న్నారు. ఈసందర్భంగా జిల్లా బాలుర, బాలికల జట్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.